హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 255 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజిలు : 4 వెల : 5/-

తొవ్వ

గురువారం. 12-06-2025

DYNAMIC- EDITION




తొవ్వ డెస్క్ జూన్ 12:విమాన ప్రమాదం నుంచి ఒకరు మృతుcంజయులైనట్టు అఅహ్మదఃబాద్ సిపి జీఎస్ మాలిక్ తెలిపారు. 11ఏ నంబర్ సీటులోc ప్రయాణికcడు ప్రాణాలతో బయటపడినట్టు చెప్పారు. ప్రస్తుతం ఆ వcక్తికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తునశీట్టు తెలిపారు. విమాన ఘటనలో మృతుల సంఖc ఇప్పుడే ఏమీ చెప్పలేమనశీ అహ్మదఃబాద్ %జూ%, cవాస ప్రాంతంలో కూలినందువల్ల సంఖc ఎకcవే -ండే అవకాశముందనాశీరు. విమానం కూలిన సమయంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి ప్రయాణికcడు బయటికొచ్చినట్టు తెలుస్తోంది.




తొవ్వ ,డెస్క్ ,జూన్ 12:

గుజరాత్?లోని అహ్మదాబాద్ ఎయిర్?పోర్టు సమీపంలో ఎయిర్?ఇండియా విమానం కూలిపోయింది. విమానం ప్రమాదానికి గురైన సమయంలో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బందితో సహా 242 మంది ఉన్నారు. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. విమాన పైలెట్ కెప్టెన్ సుమీత్ సభర్వాల్?కు 8200 గంటల పాటు విమానం నడిపిన అనుభవం ఉన్నట్లు తెలిపారు. ఎయిర్?ఇండియా %దీ%787





విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఘటన జరిగింది.అహ్మదాబాద్?లోని మేఘనినగర్ ప్రాంతానికి సమీపంలోని ధార్పూర్ వద్ద ప్రమాదం జరిగింది. ఘటన అనంతరం విమానం నుంచి భారీ పొగలు రావడంతో అటు ఎయిర్?ఇండియా, ఇటు ఎయిర్?పోర్టు అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రమాదంలో ఇప్పటికి విమానంలో వున్నా ప్రయాణికులు సిబ్బంది 242 మంది మృతి చెందినట్టు సిపి తెలిపారు అదేవిధంగా విమానా కూలిన ప్రాంతంలో మెడికల్ డాక్టర్స్ ఇతర సిబ్బంది చనిపోయినట్టు సమాచారం . ఎన్‌డీఆర్‌ఎఫ్, బీఎస్‌ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను చేపడుతున్నాయి .ఎయిర్? ట్రాఫిక్ కంట్రోల్?(ఏటీసీ) అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, అహ్మదాబాద్ నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు రన్‌వే 23 నుంచి బయలు దేరింది. కొద్ది సేపటి తర్వాత విమానం ఏటీసీకి అందుబాటులోకి రాలేదు. విమానం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఎయిర్?పోర్టు సమీపంలోనే విమానం కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు అయితే ఇదే విమానంలో ప్రయాణించి అహ్మదాబాద్ లో దిగిన ప్రయాణికులు విమాన కండిషన్ పై ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు ఢిల్లీ నుంచి బయలు దేఱిఅంప్పుడే విమనామాలో ఏసిలు పనిచేయలేదని సీటుకు వుండే టచ్ తెరలు రాలేదని తెలియపరు అయితే లండన్ వెళుతున్న విమానంలో





ఢిల్లీలోనే అన్నిరకాల సాంకేతక పరీక్షలు పూర్తిచేసుకుంటుంది . దేశంలోనే ఇంత పెద్ద ప్రమాదం జరగడం ఇదే తొలిసారి అని ప్రయాణికులో గుజరాత్ ఎం,మాజీ ముఖ్యమంత్రి రూపాని , తో పాటు కొంతమంది బాలీవుడ్ నటులు ఉన్నట్టు తెలుస్తుంది అయితే ఈ ప్రమాదంలో లక్ష లీటర్ల కు పైగా ఇంధనం ఉండటం తో ప్రయాణికుల శరీరాలు మాడి మాంసపు ముద్దలుగా మారిపోయాయయని ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు . దేశ విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయిడు విజయవాడ నుంచి అహమ్మదాబాద్ కు వెళ్లారు ఇంకా పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి వుంది




**తొవ్వ ,ప్రతినిధి , జూన్ 12:**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం జరిగింది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో సుమారు 242 మంది ప్రయాణికులు ఉండగా, అందులోనే గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నట్టు తెలుస్తోంది.

**కూతురు వద్దకు వెళ్తుండగా ప్రమాదం**

ఈ విమానంలో విజయ్ రూపానీ పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా పేర్కొంది. ఆ తర్వాత ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు కనిపించింది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు.బీజేపీకి చెందిన విజయ్ రామ్‌నిక్ లాల్ భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్ దుర్ఘటన నేపథ్యంలో ఎయిరిండియా తన అధికారిక ఎక్స్ ఖాతా డీపీని మార్చింది. బాధితులకు సంతాపంగా నలుపు రంగు డీపీ పెట్టింది. ఈ మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే కూలిపోయింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో 12 మంది సిబ్బందిసహా 242 మంది విమానంలో ఉన్నారు.ఎయిరిండియా విమానం డాక్టర్ హాస్టల్ భవనంపై కూలినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన రెండుమూడు నిమిషాల్లోనే ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో నిమగ్నమైనట్లు చెప్పారు. ప్రమాదానికి గురైన విమానంలో భారతీయులు 169 మంది, బ్రిటన్ పౌరులు 53 మంది, ఒకరు కెనడా, పోర్చుగీస్ వాసులు ఏడుగురు ఉన్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. ఇద్దరు పైలట్లు 10 మంది క్యాబిన్ సిబ్బంది ఉన్నట్లు తెలిపింది.

https://epaper.thovvanews.in

తొవ్వ

గురువారం 12- 6-2025



# నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుంది.

## – మాజీ కేసముద్రం జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి.

**తొవ్వ, కేసముద్రం,జూన్ 12:**గురువారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్లో జరిగిన తల్లిదండ్రుల – ఉపాధ్యాయ సమావేశంలో పాల్గొన్న కేసముద్రం మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు పెద్ద పెద్ద హోదాలలో ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ పెంచడానికి మేమంతా కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు బ్యాడ్జీలను ఇంకా ఇతరత్రా అవసరాలను చేర్చడానికి మేము ముందుంటామన్నారు. ఈ సంవత్సరం ఎస్ఎస్సి లో 100% ఫలితాలు సాధించినందుకు ప్రధానో పాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను అభినందిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రచారం కోసం ముద్రించిన కరపత్రాలను మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి గారు ఆవిష్కరించారు.ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలంటే బడుగు బలహీన వర్గాల పాఠశాల అనుకోకూడదని ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలన్నారు. గొప్పలకు పోయి ఆర్థికంగా నష్ట పోకూడదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివించడం మన హక్కుగా, బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలి. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు ఒకరిని చూసి ఒకరు స్టేటస్ కి పోయి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. వారికి చదువు ఒక భారంగా మారుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల నుండి బయటపడి అందరూ ప్రభుత్వ విద్యను పొందాలి అన్నారుఈ కార్యక్రమం లో ఈ సంవత్సరం పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరినీ శాలువాతో సన్మానించడమైనది. అలాగే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు అందజేయడమైనది. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ ఎండి సలీమా, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా పాఠశాలలు పునః ప్రారంభం.

## మామిడి తోరణాలు, పూలతో పాఠశాల అలంకరణ.

**పుష్పగుచ్చాలు అందజేసి విద్యార్థులు, తల్లిదండ్రులు ను స్వాగతించిన తాళ్లపూస పల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం..**

## తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ సందర్శించిన ఎంపీడీఓ క్రాంతి..

**తొవ్వ,కేసముద్రం,జూన్ 12:**

జూన్ 12వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా మండలంలోని తాళ్లపూస పల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ఆధ్వర్యంలో పాఠశాలను మామిడి తోరణాలు, వివిధ రకాల పూలతో అందంగా అలంకరించా రు.నూతన విద్యా సంవత్సరం (2025–26) ప్రారంభం సందర్భంగా పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరైన కేసముద్రం ఎంపీడీవో క్రాంతి,ఇతర అధికారుల ను, గ్రామ పెద్దలు,పుర ప్రముఖులను, విద్యార్థినీ విద్యార్థులను,తల్లిదండ్రు లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య తో పాటు ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో క్రాంతి విద్యార్థులకు చక్కని సలహాలు సూచనలు అందజేయడంతో పాటు వారికి ప్రభుత్వం అందజేసిన ఉచిత యూనిఫామ్,పాఠ్య పుస్తకములు,నోట్ బుక్కులు పంపిణీ చేశారు.అనంతరం ఎంపిడిఓ క్రాంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆప్ కమిటీ చైర్మన్ నరేటి మల్లేశ్వరి,పాఠశాల శ్రేయోభిలాషి నరేటి కొమురయ్య,కందుకూరి దాసు,మాజీ ఎస్ఎంసి చైర్మన్ దుస్స సుధాకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయడంలో బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ పాలకులు విఫలమయ్యారు.

**కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి.**

**–సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్..**

బయ్యారం,తోవ్వ,జూన్ 12.

సిపిఐ బయ్యారం మండల మూడవ మహా సభ సంతులాల్ పోడు తండా గ్రామంలో గంగనబోయిన రాజు,బోడ కాంతి అధ్యక్షతన నిర్వహించారు.మహాసభకి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళ పల్లి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి బి.విజయసారది, రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ మహ సభ ప్రారంభిస్తు కామ్రేడ్ గుగులోత్ భద్రు స్థూపవిష్కరణ చేసిన అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బయ్యారంలో ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని దాని వాళ్ళ నిరుద్యోగం కూడా పెరిగిపోతోందని విమర్శించారు.మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు.ఈ ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని అన్నారు.స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండానేనని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, కళింగ రెడ్డి మహిళా సమక్య జిల్లా నాయకురాలు నాదెండ్ల పద్మ, మందనపు రాజు,గుగులోత్ రవి నందా, నీలావతి, మౌనిక తోకల వీరన్న, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.




# బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన వెంకటేశ్వర స్వామి ఆలయం



**తొవ్వ,కేసముద్రం, జూన్ 12:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురం గ్రామంలో భూమిలో సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 13 నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు సర్వాంగ సుందరంగా ఆలయం సిద్ధమైంది. ఈ మేరకు ఆలయంలో ధ్వజస్తంభంతో పాటు దేవదామూర్తులకు ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల వాహన సేవలకు వినియోగించే పల్లకిలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగాఆలయ కమిటీ ఆధ్వర్యంలో నేటి నుండి సోమవారం వరకు అష్టమ వార్షిక బ్రహ్మోత్సవములు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అభిషేకంతో మొదలై, 14 వ తారీకు శనివారం నాడు హోమాలు, ధ్వజారోహణము, ఆదివారం 15వ తేదీ నాడు స్వామి వారి కళ్యాణం, మహా అన్నదానం, స్వామివారి ఊరేగింపు సాయంత్రం 4 గంటలకు మొదలై మోహన్ టాకీస్ వరకు ఉంటుంది. సోమవారం 16వ తేదీ చక్రస్నానం, పుష్పయాగం హోమాలు పూర్ణాహుతి ఉంటుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణ కృప కటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలం మురళి, కోశాధికారి కొయ్యగూరి యాకూబ్ రెడ్డి, ఆలయ కమిటీ బాధ్యులు అంబటి మహేందర్ రెడ్డి, బాణాల నాగరాజు కోరారు.

# విహార యాత్రలు, పుణ్య క్షేత్రాల ప్రత్యేక (టూర్ )ప్యాకేజి పోస్టర్ ఆవిష్కరించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి.....

**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్,12:**

12/06/2025(గురువారం )తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గారు వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విహార యాత్రలు మరియు పుణ్యక్షేత్రాల ప్రత్యేక (టూర్) ప్యాకేజ్

నర్సంపేట నుండి అన్ని యాత్రలకు బస్సులు బయలుదేరును.

1. పంచరామాలు

అమరావతి (అమరేశ్వరాలయం) భీమవరం (సోమేశ్వరాలయం) పాలకొల్లు (క్షీరరామలింగేశ్వరాలయం) దాక్షారామం (భీమేశ్వరాలయం) సామర్లకోట (కుమార రామ భీమేశ్వరాలయం) మరియు విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం.2 రోజులు ఒక్కరికీ– రూ?2300/–సూపర్ లగ్జరీ సా? 06:00 గం?లకు ఈ నెల 27న నర్సంపేట నుండి బయలుదేరుతుంది. వివరాలకు 9959226052,9989038476,9704644543,7013000630 నంబర్లను సంప్రదించి ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆమె కోరారు. గారులి



12/06/2025(గురువారం )తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గారు వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విహార యాత్రలు మరియు పుణ్యక్షేత్రాల ప్రత్యేక (టూర్) ప్యాకేజ్

నర్సంపేట నుండి అన్ని యాత్రలకు బస్సులు బయలుదేరును.

1. పంచరామాలు

అమరావతి (అమరేశ్వరాలయం) భీమవరం (సోమేశ్వరాలయం) పాలకొల్లు (క్షీరరామలింగేశ్వరాలయం) దాక్షారామం (భీమేశ్వరాలయం) సామర్లకోట (కుమార రామ భీమేశ్వరాలయం) మరియు విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం.2 రోజులు ఒక్కరికీ– రూ?2300/–సూపర్ లగ్జరీ సా? 06:00 గం?లకు ఈ నెల 27న నర్సంపేట నుండి బయలుదేరుతుంది. వివరాలకు 9959226052,9989038476,9704644543,7013000630 నంబర్లను సంప్రదించి ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆమె కోరారు.

# పంట మార్పిడి తోనే నేల మరియు నీటి సంరక్షణ......

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్త లు......

**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 12:**

ఖానాపూర్ మండల పరిధిలోనీ బుధరావుపేట, రైతు వేదిక నందు వ్యవసాయ కళాశాల, వరంగల్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీమతి. గోపిక, (పంట తెగుళ్ల శాస్త్రం) మరియు శ్రీమతి అర్చన, (పంట ఆర్థిక శాస్త్రం) గార్ల ఆధ్వర్యంలో ఈ రోజు "రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు" అనే కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి 6 అంశాల పైన రైతులను ఉద్దేశించి, మాట్లడటం జరిగింది. వాటిలో ముఖ్యంగా యూరియాని తగ్గించి వాడటం ,పంట మార్పిడి విధానం, చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకత , రసీదులను భద్రపర్చడం, అంశాలపై చర్చించారు. యూరియాను అధిక మోతాదులో వాడటం వల్ల నేల యొక్క ఆమ్ల తత్వం పెరిగి నేలలోని సూక్ష్మ జీవులు నశించడమే కాకుండా, ఇతర పోషకాలను పంట తీసుకోకుండా చేసి దిగుబడులను తగ్గిస్తాయి. కాబట్టి యూరియా సిఫారసు చేసిన మేరకు 3 నుండి 4 దఫాలుగా ఇతర పోషకాలతో కలిపి వేసుకోవాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి విధానం ద్వారా నేలసారాన్ని సహజ సిద్ధంగా పెంచే పప్పు ధాన్యపు పంటలు, నూనెగింజ పంటలను మరియు నీటిని తక్కువగా వినియోగించుకునే చిరు ధాన్య పంటలను వరి తర్వాత యాసంగిలో వేసుకున్నట్లయితే అధిక దిగుబడులను సాధించవచ్చు. నీటిని ఆదా చేసే యాజమాన్య పద్ధతులైన సూక్ష్మ బింధు సేద్యం మరియు మల్చింగ్ ద్వారా 50–60% నీటిని సంరక్షించుకోవడమే కాక అధిక దిగుబడులను సాధించుకోవచ్చు. వరి సాగుచేసే నేలల్లో నీరు ఇంకే గుణం కోల్పోయి, భూగర్భ జలాల మట్టం తగ్గిపోతుంది. ఒక కిలో వరినీ ఉత్పత్తి చేయడానికి అత్యధికంగా 3000 లీటర్ల నీటిని వినియోగిస్తున్నామని మరియు ఒక ఎకరం వరి సాగు చేసే నీళ్ళతో 3 ఎకరాల జొన్న, మొక్కజొన్న మరియు వేరుశనగ పంటలను సాగు చేసుకోవచ్చు. విపత్కర సమ యంలో నష్టం వాటిల్లితే ప్రభుత్వాలు ఇచ్చేటువంటి భీమా సాయం పొందాడానికై రసీదులను భద్రపర్చు కోవాలనీ వక్తలు రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మానికి 'హాజరైన మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ %ఢ% వ్యవసాయ విస్తరణ వ్యవసాయ అధికారులు రాజ్ కుమార్, అంకుశవలి మాట్లడుతూ, తొలకరి వర్షాలకు జీలుగ, మరియు పెసర్లు, వరి నాట్లకు ముందు వేసుకొని భూమిలోనే 35 రోజుల తర్వాత కలియ దున్నడ%శీ% వలన నేలలో కర్బన పదార్థం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సాంద్రత పత్తి సాగు పైన రైతులకు వివరించడం జరిగింది



తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వల సృష్టి
గురువారం 12- 06 - 2025
Page 3
జిల్లా వార్తలు

## భూ భారతి సదస్సులు సద్వినియోగం చేసుకోండి.

**బయ్యారం తహశీల్దార్ నాగరాజు.**


బయ్యారం,తోవ్వ,జూన్ 12:
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని బయ్యారం తహశీల్దార్ నాగరాజు అన్నారు.బయ్యారం మండల కేంద్రంలో,దర్మాపురం రెవిన్యూ పరిధిలో గురువారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు.ఈ సందర్భంగా రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు



సూచించారు.అనంతరం రైతుల నుండి బయ్యారం 116,ధర్మాపురం 103 వినతులు స్వీకరించినట్లు తహశీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్,ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్,రికార్డ్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో కారులో వ్యక్తి మృతి

యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జూన్ 12
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామ శివారులో మూసి బ్రిడ్జి తర్వాత హెచ్.పీ పెట్రోల్ బంక్ దగ్గర గురువారం తెల్లవారుజామున ఒంటిగంట 30 నిమిషముల సమయంలో వలిగొండ పోలీసులు నైట్ పెట్రోలింగ్ చేస్తుండగా ఒక కారు పార్కు చేసి ఉంది. పోలీసులు కారును పరిశీలించి చూడగా డ్రైవర్ సీట్ లో ఉన్న వ్యక్తి మరణించి ఉన్నాడు. శరీరం మీద ఎలాంటి గాయాలు లేకపోవడంతో హార్ట్ స్ట్రోక్ వచ్చి చనిపోయి ఉంటాడని ,పోలీసులు వెంటనే రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతి చెందిన వ్యక్తి బండారి కృష్ణ తండ్రి నరసింహారావు గ్రామము శివరాజా నగర్ దర్శి ప్రకాశం జిల్లాకు చెందిన వారు గా పోలీసులు గుర్తించారు.కేసు రిజిస్టర్ చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వలిగొండ ఎస్సై వి యుగేందర్ తెలిపారు



# సమయపాలన పాటించని అధికారులు.....
# దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు.....

**పట్టించుకోని ఉన్నత అధికారులు....**

**కార్యాలయంలో సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డు కానరాని పరిస్థితి.....**

**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్,12:**
అధికారులు సమయానికి వీధులకు రావలసినప్పటికీ ఇష్టానుసారంగా హాజరవుతున్నారని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు సమయానికి రావాల్సిందిగా పోయి మాదే ఆఫీసు మాఇష్టం వచ్చిన సమయానికి మేం వెళ్తాం మమ్మల్ని ఎవరేం చేయలేరని ఉదయం సుమారు 11: 00 గంటలు కావస్తున్నా ప్రభుత్వ కార్యాలయానికి ఉద్యోగులు రాని సంఘటన మండల కేంద్రంలోని చోటుచేసుకుంది. ఉపకార్య నిర్వహణ ఇంజనీరింగ్ కార్యాలయంలొ ఖాలీకుర్చీలతో దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరు తున్నారు.




## పల్లెబాట తో గ్రామస్తుల సమస్యల పరిష్కారం

**తొర్రురు మండలం గుడిబండ తండాలో పల్లెబాట కార్యక్రమంలో**

**పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**





తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 12:
పల్లెబాట తో గ్రామస్తుల సమస్యల పరిష్కారం జరుగుతుందని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు తొర్రూరు మండలంలోని గుడిబండ తండా పరిధిలోని పటేల్ గూడెం గ్రామంలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడుతూ వారి జీవన పరిస్థితులను స్వయంగా తెలుసుకున్నారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పల్లెబాట కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం గ్రామస్తుల సమస్యలను నేరుగా విని, వాటికి పరిష్కార మార్గాలను పరిశీలించడం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చింది. నీటి సమస్యలు, రోడ్ల వెతలు, విద్యుత్ సరఫరా లోపాలు వంటి సమస్యలు ఇప్పటికీ చాలాచోట్ల ఉన్నాయన్న విషయం పర్యటనల ద్వారా స్పష్టమవుతోంది. ఇవన్నీ ప్రాధాన్యంగా తీసుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం..పటేల్ గూడెం గ్రామాన్ని ఎమ్మెల్యే గారి సహాయకరంతో అభివృద్ధి సమస్యలు పరిష్కారం అయ్యే చేసుకుందాం. ప్రతి గ్రామాన్ని మా బాధ్యతగా తీసుకుని కృషి చేస్తాను, అని హామీ ఇచ్చారు..అదేక్రమంలో గ్రామస్తులు తాగునీటి సమస్య, రోడ్డు రహదారి పరిస్థితులు, పింఛన్లు, హౌసింగ్ తదితర అంశాలను వారి దృష్టికి తీసుకువచ్చారు. స్పందనగా వారు తక్షణమే సమస్యల వివరాలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకవెళ్లి చర్చించి, చర్యలు తీసుకునేందుకు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళ నాయకులు, గ్రామస్థాయి కార్యకర్తలు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు..

## ఫర్టిలైజర్ షాపులపై విజిలెన్స్ బృందం ఆకస్మిక తనిఖీలు.



బయ్యారం,తోవ్వ,జూన్ 12:
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని బయ్యారం తహశీల్దార్ నాగరాజు అన్నారు.బయ్యారం మండల కేంద్రంలో,దర్మాపురం రెవిన్యూ పరిధిలో గురువారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు.ఈ సందర్భంగా రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు.అనంతరం రైతుల నుండి బయ్యారం 116,ధర్మాపురం 103 వినతులు స్వీకరించినట్లు తహశీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్,ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్,రికార్డ్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న చౌటుప్పల్ నారాయణ స్కూల్–

**నలపరాజు రమేష్ బి ఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు.**

**తొవ్వ, చౌటుప్పల్ జూన్ 12:**
చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలో కంచరకుంట కాలనీలో ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి దానికి విరుద్ధంగా నారాయణ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభించడం జరుగుతుంది కావున తక్షణమే స్కూల్ పై చర్యలు తీసుకోవాలనిబి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఎంఈవో కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.




# ప్రజా ప్రభుత్వంలో పల్లెలకు మంచి రోజులు

**లక్ష్మీనారాయణపురం గ్రామంలో రూ.10 లక్షల సీసీ రోడ్డు పనుల ప్రారంభానికి శంకుస్థాపన**

**ఎమ్మెల్యే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ...**

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 12:**
ప్రజా ప్రభుత్వంలో పల్లెలకు మంచి రోజులు వచ్చాయని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు ,గురువారం పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు , డ్రైనేజీ వ్యవస్థకు శంకుస్థాపన కార్యాక్రమాలో పాల్గొన్నారు ఈ నిధులు సీఆర్ ఆర్ పథకం ద్వారా మంజూరయ్యాయి..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు పల్లెలను పట్టించుకున్నా పాపాన పోలేదు. మౌలిక సదుపాయాల్లేని గ్రామాలు ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. ప్రజల అవసరాలను పట్టించుకుని అభివృద్ధి పనులు చేపట్టడమే ప్రస్తుత మా ప్రభుత్వ ధ్యేయం. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలు ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలుగుతారు. ఈ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించాం, అని అన్నారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి, మీ గ్రామాలను అభివృద్ధి చేసుకోండి, కష్టపడ్డ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం, అని అన్నారు..ఈ కార్యక్రమంలో బ్లాక్, మరియు మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు..



## ఘనంగా బహుజనవాది డాక్టర్ వివేక్ జన్మదిన వేడుకలు

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 09:**

కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కురవిలో జరిగిన కార్యక్రమంలో జర్నలిస్ట్ లు ఆయనను శాలువాతో సత్కరించారు.. ఈ.. సందర్భంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్ట్ లకు ఏ..ఆపదవచ్చిన నేనున్నానని ధైర్యం చెపుతూ.., అనారోగ్యానికి, ప్రమాదాలకు గురైన జర్నలిస్ట్ లకు ఆర్థికసహాయం చేస్తున్న డాక్టర్ వివేక్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. డోర్నకల్ మండలానికి చెందిన నాగరాజు, మహబూబాబాద్ మండలానికి చెందిన గోపి అనే జర్నలిస్ట్ లు కూడా ఇటీవల జరిగిన వేరు,వేరు ప్రమాదాల్లో గాయపడి కోలుకుంటున్నారని, ఆ..జర్నలిస్ట్ కుటుంబాలకు కూడా డాక్టర్ వివేక్ పెద్దమనసుతో సహాయం చేయాలని ఈ.. సందర్భంగా శ్రీనివాస్ కోరారు. జర్నలిస్ట్ ల పట్ల ఇదేవిధమైన స్నేహపూరిత వైఖరి కొనసాగించాలని శ్రీనివాస్ అన్నారు. కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా ప్రజలు తనమీద చూపుతున్న అభిమానానికి, ప్రేమకు నేనెప్పుడూ రుణపడి ఉంటానని, సేవే మార్గంగా.., సమాజహితమే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. జర్నలిస్ట్ ల సమస్యలు, పరిస్థితులు తనకు తెలుసునని, తమ కుటుంబం కంటే ఎక్కువగా.., సమాజం గురించి ఆలోచించే జర్నలిస్ట్ సోదరులకు వెన్నుదన్నుగా ఉంటానని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లందరూ మీ..ఆశీస్సులు, అండదండలు, అభిమానం నాకు అందించాలని డాక్టర్ వివేక్ కోరారు. ఈ..కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు, బాధ్యులు, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



గురువారం 12 - 06 - 2025

Page 4

లోకల్ న్యూస్

# రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలి

## వ్యవసాయ శాస్త్రవేత్తలు కిషోర్ కుమార్, రాంబాబు

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 12**

రైతులు పంటలు సాగు చేయుటలో రసాయనిక ఎరువులను మోతాదు మేరకే వాడకం చేసి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని కృషి విజ్ఞాన కేంద్రం (మల్యాల) శాస్త్రవేత్తలు కిషోర్ కుమార్, రాంబాబు లు రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కృషి విజ్ఞాన కేంద్రం (మల్యాల). వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట మార్పిడి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు అని తద్వారా లాభాలు గడించవచ్చని తెలిపారు. విత్తన శుద్ధి, ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటలు, యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు తదితర అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. తప్పనిసరిగా రైతులు భూసార పరీక్షలు చేసుకొని అందుకు అనుగుణంగా పంటలు సాగు చేసినట్లయితే అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. రైతులు పంటల సాగుతో పాటు విత్తన కొనుగోలులో మెలుకువలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఎస్కే యాస్మిన్, ఏ ఈ ఓ లు వల్లంలప్రవీణ్, రాంపల్లి చందన, వి ప్రతిభ, ఈ రవి, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ కోశాధికారి పెరుమాండ్ల శంకర్ గౌడ్, గుండెబోయిన వెంకన్న యాదవ్, రైతులు కాసం సుధాకర్ రెడ్డి, జంగా వంశి యాదవ్, పనికర విజేందర్ యాదవ్, రవి నాయక్, వీర గ్రామాల రైతులు ఉన్నారు.

# మహబూబాబాద్ జిల్లా పాఠశాలలు ఉత్సాహంగా పునఃప్రారంభం



**తొవ్వ, మహబూబాబాద్, జూన్ 12:**

మహబూబాబాద్ జిల్లాలో పాఠశాలలు గురువారం ఉత్సాహంగా పునఃప్రారంభం ప్రారంభం అయ్యాయి.

మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి పలు పాఠశాలలను సందర్శించారు. జూన్ 12వ తేదీ నుండి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు ఉత్సాహవంతంగా పునఃప్రారంభమయ్యాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఉత్సాహంతో పాఠశాలలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయని తెలిపారు. డీఈఓ ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ తొర్రూరు, ఎంపీయూపీఎస్ బ్రాహ్మణపల్లి, ఎంపీపీఎస్ (గర్ల్స్) గుమ్ముడూర్, ఎంపీపీఎస్ వెల్పుల సత్యం నగర్, జెడ్పీహెచ్ఎస్ కురవి మరియు జెడ్పీహెచ్ఎస్ డోర్నకల్ పాఠశాలలను సందర్శించారు. ఈ పర్యటనలో డీఈఓ పాఠశాలల శుభ్రత, విద్యార్థుల హాజరు, బడి బాట కార్యక్రమ నిర్వహణ, పిల్లల ప్రదర్శనలు వంటి అంశాలను సమీక్షించారు. అభినందించారు. పాఠశాలలు విద్యార్థుల స్వాగతానికి ప్రత్యేక అలంకరణలు, బాల ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆసక్తికరంగా సాగాయి. డీఈఓ ఉపాధ్యాయులను అభినందిస్తూ, విద్యార్థుల్లో నూతన విద్యా సంవత్సరంపై ఆసక్తి కలిగించేలా తరగతులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో పిల్లలకు విద్యా వాతావరణంతో పాటు ఆనందంగా ఉండేలా చూడాలని, ప్రతి విద్యార్థి నేర్చుకునే హక్కును సమర్థంగా అమలు చేయాలన్నారు.మహబూబాబాద్ జిల్లాలోని పాఠశాలలు విద్యార్థులకు అందరికీ ఆత్మీయ స్వాగతం పలుకారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఏసీజీఈ మందుల శ్రీరాములు, జిల్లా సైన్స్ ఆఫీసర్ అప్పారావు, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, జీఈసీఓ విజయ కుమారి, ఏఎంఓ, సీఎంఓ మైద%శీ% చంద్ర శేఖర్ ఆజాద్ మాట్లాడుతూ తల్లిదండ్రుల – ఉపాధ్యాయుల సమావేశాలు విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వంటివి. అందరూ తప్పనిసరిగా ఈ సమావేశాల్లో పాల్గొని తమ పిల్లల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి అని పేర్కొన్నారు. ఈరోజు వరకు బడిబాట యందు 2560 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నమోదైనట్టుగా ఒక ప్రకటనలో తెలిపారు.



డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ షేక్ జానీ ఆధ్వర్యంలో నేరడ కస్తూరిబావిద్యాలయం నందు పదవతరగతి ఫలితాల్లో 500 మార్కులు దాటిన విద్యార్థినిలకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎంఈఓ బాలాజీ, విశ్వేశ్వరయ్య ట్రస్ట్ డైరెక్టర్ ఆర్ వి చలం, పేరెంట్స్, విద్యార్థిని లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

## ఉట్ల మట్టెవాడ విద్యార్థులకు స్వాగతం పలికిన డిడి దేశి రామ్ నాయక్



కొత్తగూడ జూన్ 12 తొవ్వ:మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని ఉట్ల మట్టేవాడ ఆశ్రమ పాఠశాల అట్టహాసంగా హంగులు పూలతోరణాలతో అలంకరించి విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలికిన గిరిజన సంక్షేమ శాఖ మహబూబాబాద్ డి డి దేశి రామ్ నాయక్.అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు,ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.పిల్లలతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తుందని విద్య ద్వారానే గిరిజన ఆదివాసులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు.పిల్లలకు పౌష్టికమైన ఆహారం అందించే ఉద్దేశంతో మెనూ సైతం పెంచారని తెలిపారు.హాస్టల్స్ పరిశుభ్రతతో ఉండాలని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని సంబంధిత హాస్టల్ వార్డెన్, ప్రధానోపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసం సారంగపాని హాస్టల్ వార్డెన్ జాటోత్ వివేకానంద కుమార్ ఉపాధ్యాయులు లాలు,వెంకన్న,రూప్ల,శ్యామల,సాంబయ్య,పూల్సింగ్,వెంకన్న వెంకటయ్య,లాల్,శ్రీకాంత్,శ్రీనివాస్ రవి,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ వివేక్ జన్మదిన వేడుకలు

**తొవ్వ,గార్ల జూన్ 12బీ**


గార్ల మండలంలో డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ వివేక్ 47వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రజల సేవే ప్రధాన కర్తవ్యంగా సేవలందిస్తున్న కిసాన్ పరివార్ సీఈవో, డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ గురువారం గార్ల మండలంలోని మున్నేరు వాగును సందర్శించి,వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా బస్ స్టేషన్ ప్రాంగణంలో జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్టింగ్ చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.పలువురు ప్రజా సంఘాల నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితంలో గుర్తుండిపోయే క్షణం ఈ జన్మదిన వేడుక.... నాకు బెంజి కారు ఇచ్చిన సంతోషం లేదు కానీ,నలుగురికి అన్నం పెట్టడం చాలా సంతోషంగా తృప్తి పడుతున్నానని ఆయన అన్నారు. ముందు ముందు మనమే కాకుండా మనతోపాటు సమాజాన్ని అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తానని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని ప్రజాసేవ చేయడంలో ఇల్లందు నియోజకవర్గంతో పాటు మానుకోట జిల్లా వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తానని అన్నారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాలోత్ శాంతికుమార్,కేలోత్ సాయికుమార్,గూగులోత్ సూర్య ప్రకాష్,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, కిసాన్ పరివార్ సి రోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్,సోమన్న,గణేష్,సంజీల్, భావుసింగ్,వెంకన్న నాయకులు భఁదు,సాయిరాం, భూక్యా రవి, బోడ నరేష్,మహేష్,రమేష్, యుగేందర్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివవర్మ, డి వై గిరి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల నిధుల విత్ డ్రా లో పిఎఫ్ ఎమ్మెస్ ప్రింట్ లో పేర ఎమ్మెస్ కోఆర్డినేటర్ చేతివాటం.......

# పట్టించుకోని ఎంఈఓ....

**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్,12:**




మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే ప్రభుత్వ గ్రాంట్ పి ఎస్ ఎం ఎస్ ప్రింట్లే ఆదాయంగా మార్చుకోవడం జరుగుతుంది. మండల విద్యా వనరుల కేంద్రం ఉద్యోగి. ఎమ్మెస్ కోఆర్డినేటర్ పాఠశాలల అకౌంట్స్, పాస్వర్డ్, పేరు, ఈమెయిల్ ఐడి లు దగ్గర పెట్టుకొని పాఠశాల గ్రాండ్స్ నే ఒక్కొక్క పాఠశాలకు పిఎస్ ఎమ్మెస్ ప్రింట్ల పేర వెయ్యి రూపాయలు, 2000 వేల రూపాయలు వసూలు చేస్తున్నాడు. దాదాపు 40 పాఠశాలల పేరుమీద 40 వేల రూపాయలు సంవత్సరానికి పిఎస్,ఎంఎస్ నిధుల విడ్రా పేర వసూలుకు పాల్పడుతున్నాడు. పాఠశాలల యూజర్ నేమ్, పాస్వర్డ్, ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలువకపోవడం కోసమేరుపు. ఆదాయం అర్జునే దేంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గ్రూప్ లో పెట్టుకొని బెదిరిస్తూ వసుళ్ళకు పాల్పడుతున్నాడని ఉపాధ్యాయులు చెప్తున్నారు. ఎంఈఓ దృష్టికి ఎన్నిసార్లు ఈ సమాచారం వెళ్లిన అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోపోవడం మరి వారికి కూడా ఏమైనా సంబంధం ఉందా అని ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఇలా డబ్బులు వృధా కాకుండా చేయాలని ఎమ్మెస్ కోఆర్డినేటర్ పై విచారణ చేసి తగు జల్లులు తీసుకోవలనీ ఉపాధ్యాయులు ఎమ్మెస్ వారి నుండి కాపాడాలని ఉపదేశ సంఘాలు కోరుతున్నారు.

# నాణ్యమైన విత్తనాలు, నూతన బ్యాంకు రుణాలు అందించాలి



కొత్తగూడ జూన్ 12 తొవ్వ

వర్షాకాలంలో సాగు చేస్తున్న రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పూణెం ప్రభాకర్ అన్నారు.నేడు కొత్తగూడ ఎమ్మార్వో ఆఫీస్ ముందు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైనారని ఆరోపించారు..పంట రుణాలను బ్యాంకుల నుండి ఇప్పించడంలో ప్రభుత్వాలకు అధికారులకు చిత్తశుద్ధి కరువైందని అన్నారు.రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం రూపొందిస్తామని చెప్పిన మోడీ సర్కార్ ఆ మాట తప్పిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పోడు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి రైతాంగం పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 16 వరకు మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో ఆందోళన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి ఈగ బిక్షం డివిజన్ ఉపాధ్యక్షులు సిద్దరపోయిన పాపయ్య జిల్లా నాయకులు కంగాల పాపయ్య మండల కార్యదర్శి ముద్రబోయిన కొమ్మాలు కోసం

Published and printed by; MUKESH VEERANTI.TEL NO; TGTEL/25/A0977..Cell no ;9398236146.7075529993 gmail.Thovvanews@gmail.com
PARAHUSHAR PUBLICATION Head office:THOVVA NEWS. #5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI.
FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146